







నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 25, ఆగస్టు, 2025




2లో

## రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు విక్రయం

ఉద్యోగ, సహకార సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలకు చక్కటి అవకాశం

అందుబాటులోని ధరల్లో మధ్యతరగతి ప్రజలకు ఇంటి వసతి


ఖమ్మం, ఆగస్టు- 24 : ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ పోలేపల్లిలోని అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును ఉన్నది ఉన్నట్లుగా ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో జలజ టౌన్ షిప్ పేరుతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. నిర్మాణానికి అయిన ఖర్చుతోనే ఈ బహుళ అంతస్తుల సముదాయంతో ఉన్న ప్రాజెక్టు మొత్తాన్ని లాటరీ ద్వారా కేటాయించనున్నారు. వివిధ సహకార సంఘాలు, ఉద్యోగ సంఘాలు, బిల్డర్లు, డెవలపర్లు, జాయింట్ వెంచర్లు ఇలా గ్రూప్ హౌసింగ్ పథకాలపై ఆసక్తి ఉన్నవారు.



## సురవరం పార్థివ దేహాన్ని సందర్శించిన సిపిఐ నాయకులు

### నివాళులర్పించిన భద్రాద్రి జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహాన్ని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జూలూరుపాడు మండల సమితి నాయకులు సందర్శించారు. సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహాన్ని ప్రజల సందర్శనార్థం హైదరాబాదులోని మగ్దూం భవన్ లో ఉంచారు. సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు నేర్పించిన అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ సురవరం అకాల మరణం వామపక్ష పార్టీలకు తీరని లోటని, సురవరం ఆశయాల సాధన కోసం పార్టీనాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు సాగించారని, పేదల అభ్యున్నతి,హక్కుల కోసం కృషి చేసారని పేర్కొన్నారు.సురవరం కుటుంబానికి భద్రాద్రి జిల్లా సిపిఐ పార్టీ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయకార్యదర్శి, ఎస్ కె చాంద్ పాషా,అనుమల సాయి, భూక్య శ్రీనివాస్, వేల్పుల మల్లికార్జున్, అజిత్ పాల్గొన్నారు.



## రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అమలు

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- 57వ డివిజన్ లో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల

7లో



## వివాహిత అనుమానస్పద మృతి !

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

2లో

## పాముకాటుతో జాగ్రత్త...

- వానాకాలంలో పాములతో ప్రాణాపాయం
- ఏమరపాటుగా ఉంటే ముప్పే
- రైతులు అప్రమత్తత అవసరం
- స్టార్టర్ డబ్బాలో పాములతో జాగ్రత్త





చంద్రుగొండ, సూర్య(మేజర్‌న్యూస్) - వర్షాకాలంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి. పాములు అంటేనే భయపడతాం వానాకాలంలో వర్షాలతో భూమి తడవడంతో పాములు తమ రక్షణ కోసం పొడి వాతావరణం కోసం బయటకు వస్తాయి. ఈ క్రమంలో చేనులు, పొలాలు గట్లు, ఇళ్లలోకి చేరుతుంటాయి.దీంతో రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు, రైతులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న పాముకాటుకు గురికాక తప్పదు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం. వర్షాలు జోలందుకున్నాయి సెప్టెంబర్ వరకు పాములు ఇతర విష కీటకాల బెడద ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా పాములు ఎలుకలు,కప్పలను తినేందుకు బయటకు తిరుగుతూ చెట్లు పొదల్లో ఉంటాయి. వానాకాలం సాగు పనులు కొనసాగుతున్నాయి.

వివరాలు 2లో..

# వివాహిత అనుమానస్పద మృతి !

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**అశ్వారావుపేట టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట లోని కోనేటి బజార్ కు చెందిన పూల లక్ష్మీ ప్రసన్న(33) అనే వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందింది... కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మృతురాలు లక్ష్మీ ప్రసన్నకు పది సంవత్సరాల క్రితం కల్లూరు మండలం ఖాన్ ఖాన్ పేట గ్రామానికి చెందిన పూల నరేష్ బాబు అనే వ్యక్తితో వివాహం తిరిగింది. వారికి మూడు సంవత్సరాల ఒక పాప ఉన్నది. వారి వివాహ బంధంలో గొడవల కారణంగా మూడు సంవత్సరాల క్రితం వారు అశ్వరావుపేటకి వచ్చి నరేష్ బాబు అక్క దాసరి విజయలక్ష్మి ఇంట్లోనే నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఈనెల 23వ తేదీ మృతురాలు ఇంట్లో పనిచేస్తుండగా జారిపడి నుదుటికి, గదువకు గాయాలయ్యాయని వెంటనే రాజమండ్రి కిమ్స్ హాస్పిటల్ కి చేస్తున్నానని నరేష్ బాబు మృతురాలి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. వెంటనే మృతురాలి తల్లిదండ్రులు రాజమండ్రి లోని కిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి చూడగా మృతురాలు వెంటిలేటర్ పై ఉండి, శారీరకంగా కుషించుకుపోయి , ఒంటిపై మానిన గాయాలు గమనించారు. మృతురాలు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినది. మృతురాలు తండ్రి ముదిగొండ్ల వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు మృతురాలి భర్త నరేష్ బాబు, అతని బంధువులపై అనుమానం కలదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. అశ్వారావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఐక్యమత్యానికి చిహ్నం గౌడ సంఘం వన భోజనాలు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాస వన భోజనాల కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్థులు ఇంటిల్లి పాది తరలివచ్చి, బొజాయిగూడెం సమ్మక్క, సారక్క గద్దెల దగ్గర లోని వనంలో గౌడ సంఘం నాయకులు చిర్రా వెంకటయ్య, గాడిపెల్లి రాములు,ఆధ్వర్యంలో ప్రకృతితో అనుబంధాన్ని, పెంచుకోవడానికి తమ సభ్యులు, ఐక్యత స్నేహభావంతో ఉండటానికి, వనభోజన కార్యక్రమాలు సభ్యులందరు కలసి ,చెట్ల నీడన, దేవాలయాల వద్ద, వన భోజనాలు చేసి సాంస్కృతిక కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు శ్రీ శైలం, వెంకన్న, గౌడ సంఘం కుటుంబ సభ్యులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి మండలంలో పిడిఎస్ యు నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆదివారం తెలిపారు. టేకులపల్లి మండలం కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగినటేకులపల్లి మండలం పిడిఎస్ యు 23వ మహాసభలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండలంలోని, విద్యా సంస్థలలో ఉన్న సమస్యలపై, నూతన కార్యాచరణ తో పలు తీర్మానాలనుఈ మహాసభ ఆమోదించిందని జిల్లా కార్యదర్శి జె గణేష్ తెలిపారు. మండల నూతన కమిటీ అధ్యక్షురాలు జి.రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలు. బి ఉష, ప్రధాన కార్యదర్శి. ఎ.లోకేష్ ,సహాయ కార్యదర్శి.ఉపేందర్, కోశాధికారి బి.దీపిక, సభ్యులు.ఎన్. సాయికిరణ్, వి.తీలక్, దిలీప్, అజయ్, 9 మందితో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.

# రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు విక్రయం






మొదటి పేజీ తరువాయి

ఎవరైనా ఇందుకోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ జూలై 22 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబరు 8 వ తేదీన లాటరీ విధానంలో కేటాయించనున్నారు. దీంతో ఈ ప్రాజెక్టును గురించి తెలుసుకునేందుకు పలు సంఘాల ప్రతినిధులు ఇతరులు అనేక మంది వస్తున్నారు. సుమారు 9.22 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టులో నాణ్యతా ప్రమాణాలతో నిర్మించిన ఎనిమిది బ్లాకులు, తొమ్మిది ఫ్లోర్లు ఉన్నాయి. ఒక్కో ఫ్లోర్ లో 8 ఫ్లాట్లతో ప్రాజెక్టు మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నాయి. వీటి పనులు వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయి. ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా 60 అడుగుల అప్రోచ్ రోడ్డు మంజూరై పనులు కొనసాగతుండటమే కాకుండా, మున్నేరు నదికి సమీపంలో ఉండటం ప్రత్యక ఆకర్షణతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ప్రాజెక్టు ప్రత్యేకతలని అధికారులు వివరించారు. మంచి వసతులతో మధ్యతరగతి ప్రజలకు, ముఖ్యంగా వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో, నిర్మాణానికి అయిన ఖర్చును మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటూ చదరపు అడుగు ధరను రూ.1150 మాత్రమే నిర్ణయించామని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం తెలిపారు. ఖమ్మం నగరానికి పశ్చిమ వైపున ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని, అంతే కాకుండా కొత్తగా ఏదులాపురం మున్సిపాలిటీగా మారడంతో, పురోభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఖమ్మం లోని వివిధ ఉద్యోగ సంఘాలు, సహకార సంఘాలు, ఇతరత్రా స్వచ్ఛంధ సంస్థలు ప్రభుత్వం నామమాత్రపు ధరతోనే అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ టౌన్ షిప్ లో మౌలిక వసతుల కల్పన కూడా జరుగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వీటిపై ఆసక్తి కనపరుస్తూ ప్రాజెక్టు ప్రాంగణంలోనే సమావేశం కూడా నిర్వహించుకున్నారని తెలిపారు. ఇక్కడి భూములు, నిర్మించిన భవనాలపై ఎటువంటి అపోహలు వద్దని మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పూర్తి పారదర్శకంగా లాటరీ ద్వారానే కేటాయింపులు చేస్తామన్నారు.

# పాముకాటుతో జాగ్రత్త...

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలను దున్నడం, పొలాలకు నీరు పెట్టడంతో భూములు బురద మాయంగా మారుతాయి. దీంతో పొడి భూమి లోకి చేరేందుకు బయటకు వస్తాయి.ఈ క్రమంలోనే ఇళ్లలోకి చేరడం రైతులు తొలగించిన గడ్డి,పిచ్చి మొక్కల్లో ఉంటూ ఆహారం కోసం అన్వేషణ కొనసాగిస్తాయి. రైతులు తమ పొలాల్లో నిమగ్నమై ఉన్నప్పుడు వాటిపై కాలు వేస్తే కాటు వేసే అవకాశం ఉంది.



### పాముకాటుతో జాగ్రత్త..

కప్పలు,ఎలుకలు సంచరించే ప్రదేశాల్లో ఎక్కువగా పాములు ఉండే అవకాశం ఉంటుంది. అలాంటి ప్రదేశాలకు వెళ్ళినప్పుడు జాగ్రత్తగా ఉండాలి. పాము కాటేస్తే ఒంటిపై రెండు లేదా నాలుగు కామ ఆకారపు గుర్తులు పడతాయి. అరగంటలోపు విషయం వల్ల అంతా పాకి నాడి వ్యవస్థ పై ప్రభావం చూపుతుంది. కళ్ళు మూతలు పడటం చేతులు కాళ్లు తాత్కాలికంగా పక్షవాతం రావడం బాట ఆగిపోవడం నాలుకకు రుచి తెలియక పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.కొన్ని పాములు ఉదాహరణకు రక్తపంజర పాము కలిస్తే కరిచిన భాగం ఉబ్బి త్రీవంగా నొప్పి కలిగిస్తుంది. అరగంటలో నోరు చెవుల్లో నుంచి రక్తం ప్రావం జరుగుతుంది.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు....

రైతులు పంటచేలకు వెళ్లేటప్పుడు పాదరక్షలు వేసుకోవాలి. రాత్రి తెల్లవారుజామున పొలాలకు వెళ్లేటప్పుడు టార్చ్ లైట్ వెంట ఉండాలి. పశుగ్రాసం చెత్త కుప్పలు, కట్టెలు, రాళ్లు కుప్పలు వంటి ఉన్నచోట సర్పాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి చేతిలో కర్ర పట్టుకొని శబ్దాలు చేసుకుంటూ కర్రతో అటు ఇటు కదుపుతూ ముందుకెళ్లాలి.మోటర్ స్టార్టర్ డబ్బాలో పాములు సేద తీరుతుంటాయి. వాటి తలుపులు తీసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి. పాము కాటుకు గురైన వ్యక్తి ఆందోళన చెందకూడదు. త్రీవమైన ఒత్తిడితో గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుంది. పాము కాటు వేయగానే గాయాల పై భాగంలో కట్టు కట్టాలి. దీంతో విషయం శరీరానికి వెళ్లకుండా నివారించవచ్చు విషయానికి విరుగుడుగా యాంటీ వినమ్ ఇంజక్షన్ తీసుకొని ప్రాణపాయం నుంచి తప్పించుకోవచ్చు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన బొలెరో వాహనం

### ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని వెంగన్నపాలెం గ్రామం వద్ద ద్విచక్ర వాహనాన్ని బొలెరో వాహనం ఢీ కొని గంగారంతండా గ్రామానికి చెందిన దారవత్ రాంబాబు అనే వ్యక్తి కి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... జూలూరుపాడు నుంచి గంగారం తండా వైపు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని గుండెపుడి నుంచి జూలూరుపాడు వస్తున్న బొలెరో వాహనం ఢీకొనడంతో ప్రమాదం సంభవించినట్లు తెలిపారు. బొలెరో వాహన యజమాని హలవత్ సురేష్(సూర్య భాయ్) గుండెపుడి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ప్రమాదం సంభవించిన జూలూరుపాడు హెడ్ కానిస్టేబుల్ దయానంద్ చేరుకుని ప్రమాద ఘటన వివరాలను సేకరించారు. స్థానికులు సహాయంతో 108 వాహనంలో



గాయపడిన వ్యక్తిని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాల కారణంగా వైద్యుల సూచన మేరకు కుటుంబ సభ్యులు రాంబాబు ను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

# నేడు ప్రజా వాణి

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.




# మైలంటని మహాలక్ష్మి కథకు ప్రథమ బహుమతి

### రచయిత రంగనాథ్ ను సన్మానించిన ఉరిమెళ్ళ ఫౌండేషన్

**ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)–** ఉరిమెళ్ళ ఫౌండేషన్ అక్షరాల తోవ ఆధ్వర్యంలో రెండు తెలుగురాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన కథల పోటీలో ఇల్లందు రచయిత సుదర్శనం రంగనాథ్ రచించిన మైలంటని మహాలక్ష్మి కథ కు ప్రథమ బహుమతి లభించింది. ఈసందర్భంగా ఖమ్మం బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన సాహితీ పురస్కార సభలో రంగనాథ్ ను వూరిమెళ్ళ ఫౌండేషన్ వారు సన్మానించి, మూమెంటో, ప్రోత్సాహక బహుమతి అందించారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ ఈ సంస్థ నిర్వహించిన కథా పోటీలలో గతంలో ఎక్కిరింపు కథకు ప్రథమ బహుమతి వచ్చిందని, తెలుగు రాష్ట్రాలలో సాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్న ఉరిమెళ్ళ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు.



# రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకే యూరియా కొరత సృష్టిస్తున్న కేంద్ర ప్రభుత్వం

### భాజపా కుట్రలకు రాష్ట్రప్రజలు గుణపాఠం చెప్పేరోజులు దగ్గర్లోనే ఉన్నాయి

### ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** భాజపా కేంద్రప్రభుత్వ వైఫల్యం వల్లే తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు ఈ రకమైన కుట్రలకు భాజపా తెరలేపిందన్నారు. రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వమే కొంతభాగం యూరియా అందజేస్తుందని కానీ దానికి భిన్నంగా మోడీసర్కార్ వ్యవహరిస్తోందని ప్రజలు భాజపా కుట్రలను గమనిస్తున్నారని తెలిపారు. కేంద్రప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడం వలన రైతులు యూరియా బస్తాల కోసం తిండితిప్పలు మానేసి క్యూలైన్లలో పడిగాపులు కాస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా యూరియా కొరత తెలంగాణ రాష్ట్రంలోనే ఎందుకు ఉందో భాజపా కేంద్రప్రభుత్వం స్పష్టం చేయాలని ఖాజా గౌస్ డిమాండ్ చేశారు. గతంలో యూరియాను అధికంగా నిల్వ ఉంచి రైతులకు ఎన్ని బస్తాలైనా అందజేసేవారని కానీ నేడు భాజపా కుట్రలమూలాన ఆ పరిస్థితి లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ఎంపీలు పార్లమెంటులో ఈ విషయమై ఆందోళనలు సైతం చేశారని ఇందుకు తలొగ్గిన కేంద్రం రాష్ట్రానికి 50వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తున్నట్లు ప్రకటించిందని కానీ నేటికీ యూరియా రాష్ట్రానికి చేరలేదని ఇదంతా రాష్ట్రప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు భాజపా చేస్తున్న పన్నాగమని మండిపడ్డారు. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, భాజపా ఎంపీలు ఎందుకు నోరు మెదపడం లేదని, భాజపా తప్పును కప్పిపుచ్చుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆపరేషన్ సిందూర్ కారణంగా చైనా నుంచి యూరియా సరఫరా ఆగుతుందని కేంద్రమంత్రులు, రాష్ట్రఎంపీలు చెప్పడం విడ్డూరంగా ఉందని, ఆపరేషన్ సిందూర్ కు, చైనాకు ఏం సంబంధమని వారు ప్రశ్నించారు. రైతులపై ఏమాత్రం ప్రేమున్న రాష్ట్రంపై విషగక్కే పన్నాగాలను భాజపా కేంద్రప్రభుత్వం పక్కనపెట్టి తక్షణమే యూరియా కొరత లేకుండా చేసి రాష్ట్ర రైతులకు మేలుచేయాలని లేనిపక్షంలో భాజపా కుట్రలకు మూల్యం చెల్లించుకోకతప్పదని అయన హెచ్చరించారు.




# మైనారిటీ సీఓఈ కాలేజీల మంజూరు పట్ల హర్షం

### మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా



**కొత్తగూడెం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోగల పాల్వంచలోని నవభారత్ లో గల మైనారిటీ గురుకుల కళాశాలలో బాలుర కొరకు, ఖమ్మంలోని రాపర్తి నగర్‌లోని బాలికల కళాశాలలో బాలికలకు ఈ విద్యా సంవత్సరం నుండి సీఓఈ కళాశాలలను మంజూరు చేయడం పట్ల మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా మైనారిటీ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని ఉద్దేశంతో నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్షలలో శిక్షణ అందించి వారిని డాక్టర్లు, ఇంజనీర్లుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో మైనారిటీ గురుకుల కార్యదర్శి బి. షఫీఉల్లా నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరం నుండి 15 సీఓఈ కళాశాలలు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ యొక్క కళాశాలలో ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు ఈనెల 26 లోపు ఆన్లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని, అదేవిధంగా ఈనెల 29 న నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని సూచించారు. కావున, మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, బౌద్ధ, పార్సి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియేగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కొరకు 789311 6918, 9154365017లలో సంప్రదించాలన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులపై వేదింపులు తగవు - సిఐటియు




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రంలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులపై వేధింపులు తగవని సిఐటియు ఇల్లందు మండల నాలుగో మహాసభ అభిప్రాయపడింది. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ సిఐటియు ఇల్లందు మండల నాలుగవ మహాసభ ఏలూరి భవన్ సీఐటీయూ కార్యాలయంలో సావిత్రి, కొర్లపాటి సువర్ణ ల అధ్యక్షతన జరిగిన ఆదివారం జరిగింది. సభలో యూనియన్ జిల్లా కార్యదర్శి సుల్తానా, సీఐటీయూ జిల్లా నేతలు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ లు పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ ఆద్వర్యం లో ప్రభుత్వం తో పోరాడి రూ 3వేల వేతనం డిమాండ్ ను సాధించు కున్నప్పటికి అమలులో జాప్యం జరుగుతుందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విజిటెల్ బిర్యానీ, రెండు కూరలు వండి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం బాగానే ఉందని మెనూ ప్రకారం వంట ఛార్జీలు కూడా పెంచాలని, ప్రతినెల బిల్లులు, జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో బియ్యం, సరుకులు గుడ్లు, గ్యాస్ ప్రభుత్వమే ఈ చేస్తుందని అలాగే మధ్యాహ్న భోజన పథకంలో కూడా ప్రభుత్వమే సరఫరా చేయాలని వారు కోరారు. గత పాతికేళ్ళు నుంచి నేటివరకు వండి వార్చిన కార్మికుల ఊపిరితిత్తులు కళ్ళు ఇతర దీర్ఘ కాలిక వ్యాధుల వల్ల కార్మికులు అవస్థలు పడుతున్నారని కొత్త మెనూ ప్రకారం వంట చేయాలని లేని ఎడల వంట మానేసి ఇపుడు వెళ్ళిపో మంటె వారు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల వారు చేస్తున్న సేవలకు ప్రభుత్వం గుర్తించడం లేదని అన్నారు. పాఠశాలలో వారిపై వేధింపులు ఆపాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహా సభలో తీర్థాల కుమారి, జయ, ఐలమ్మ, యాదమ్మ, రాములమ్మ, ఖైరూన్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్

### ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలి

### భాజపా నేతలు భట్టు రమేష్, బైరెడ్డి ప్రభాకరరెడ్డి

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేసారు. ఆదివారం భారతీయ జనతాపార్టీ ఇల్లందు మండల అధ్యక్షులు భట్టు రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంగా భారీర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బైరెడ్డి ప్రభాకర్రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత 18నెలలుగా ప్రజలను మోసం చేస్తోందని, ఇప్పుడు ఇందిరమ్మ కమిటీల పేరిట కొత్తమోసానికి తెరధించిందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికార పార్టీ ప్రభుత్వం ఎలక్షన్ల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీలని 420 హామీలను పూర్తిగా అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ ఇండ్లను, రేషన్ కార్డులను వెంటనే అందించా లన్నారు. మండలంలో ఉన్న అన్నిగ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలనీ గ్రామంలో ఉన్న రైతులందరికీ సకాలంలో ఎరువులను అందించేవిధంగా చర్యలు తీసుకోవాలనీ సూచించారు. పోడుభూములకు పట్టాలను వెంటనే ఇవ్వాలని లేనిపక్షంలో ప్రజలపక్షాన, ప్రజలందరితో కలిసి హామీలు అమలుచేసేవరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు టౌన్ అధ్యక్షురాలు సుచిత్ర పాసి, గోపికృష్ణ, మురళికృష్ణ, సునీత, శ్రీకాంత్, మహేష్, రామయ్య, రాంచందర్ నాయక్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడలపై ఆసక్తి చూపాలి

### 2 కె రన్ ను ప్రారంభించిన పరంధామ రెడ్డి





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడలపై ఆసక్తి చూపాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి అన్నారు. జాతీయ క్రీడ దినోత్సవ సంబరాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఆధ్వర్యంలో క్రీడల శాఖ అధికారి జెండా ఊపి 2 కె రన్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ 2 కె రన్ పోస్ట్ ఆఫ్ సెంటర్ నుండి ప్రారంభమై బస్టాండ్ మీదుగా రైల్వే స్టేషన్ దగ్గర ముగిసింది. ఈ సందర్భంగా పరంధామ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు, సెల్ ఫోన్ లకు, మరి ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలని చదువుతోపాటు, క్రీడలపై దృష్టి మళ్లించేందుకు తమ వంతు కృషి చేయాలని తెలిపారు. క్రీడల ద్వారా మంచి ఆరోగ్యం తో పాటు, మానసికల్లాసంతోపాటు, శరీర దారుఢ్యం ఏర్పడుతుందని, యువత క్రీడా పోటీల్లో పాల్గొనటం ద్వారా మంచి పోరాట పటిమను ప్రదర్శించి విజయాలు సొంతం చేసుకోవచ్చని తెలిపారు. క్రీడల పట్ల ప్రజలు అవగాహన ఏర్పరచుకొని, మంచి ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఆస్వాదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాలు, కోచ్ లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు నిర్వహణపై కార్మికుల్లో తీవ్ర ఆందోళన





## బిఎంఎస్ యూనియన్ కార్యదర్శి మాధవ నాయక్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** మెడికల్ బోర్డు నిర్వహణ పై కార్మికుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని ఏబికేఎంఎస్, బిఎంఎస్ యూనియన్ కార్యదర్శి పి. మాధవ నాయక్ పేర్కొన్నారు. కొత్తగూడెం మిలీనియం డి కాలనీ కార్మికవాడలో కొత్తగూడెం ఏరియా కోశాధికారి కాసర్ల మోహన్ అధ్యక్షతన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబికేఎంఎస్, బిఎంఎస్ ) ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా హాజరైన మాధవ నాయక్ కార్మికుల సమస్యలపై విస్తృతంగా ప్రసంగించారు. సింగరేణిలో ఇటీవల జూలై 30, 31 తేదీలలో నిర్వహించిన కార్పొరేట్ మెడికల్ బోర్డులో కంపెనీ వ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌కు రిఫర్ అయిన సుమారు 70 మంది కార్మికులకు మాత్రమే అవకాశం కల్పించగా, వారిలో 55 మంది హాజరయ్యారని తెలిపారు. అందులో 50 మందిని ఫిట్‌గా ప్రకటించగా, కేవలం 5 మందిని మాత్రమే మెడికల్ ఇన్వాలిడేషన్ చేశారని వివరించారు. సర్క్యులర్‌లో స్పష్టంగా పేర్కొన్నట్లుగా తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న వారందరికీ మళ్లీ మెడికల్ బోర్డులో అవకాశం కల్పించి, సర్క్యులర్ ప్రకారం అన్‌ఫిట్‌గా ప్రకటించాలి అని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ 5 మందిని ఏ ప్రమాణాల ఆధారంగా ఇన్వాలిడేషన్ చేశారో?... గుండె, కిడ్నీ, పెరాలసిస్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారిని ఎలాంటి ఆధారంతో ఫిట్‌గా ప్రకటించారో అనే ప్రశ్నలకు ఇప్పటివరకు యాజమాన్యం ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం కార్మికుల్లో తీవ్ర అసం తృప్తి కలిగిస్తోందన్నారు. గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ సమస్యలు, పెరాలసిస్ వంటి తీవ్రమైన అనారోగ్యాలతో గతంలో ఇన్వాలిడేషన్ పొందిన వారు ఈసారి ఫిట్‌గా ప్రకటించబడటం తీవ్రమైన విరుద్ధత అని, దీనిపై కార్మికులు మరియు వారి కుటుంబాలు మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గుండె, కిడ్నీ, క్యాన్సర్, పెరాలసిస్ వంటి తీవ్రమైన వ్యాధులతో పాటు మోకాళ్ల నొప్పులు (గ్రేడ్–4), ఫిట్స్, వినికిడి సమస్యలు, చూపు తగ్గిపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్న అనేక మంది కార్మికులు మెడికల్ బోర్డు న్యాయం జరుగుతుందా లేదా అన్న అనుమానంతో ఆవేదన చెందుతున్నారన్నారు. కార్పొరేట్ మెడికల్ బోర్డు సర్క్యులర్‌లో పేర్కొన్న తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న కార్మికులను ఫిట్‌గా ప్రకటించడం అత్యంత అన్యాయమన్నారు. కావున అట్టి వారిని తిరిగి మెడికల్ బోర్డులో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీఎస్ పవన్ కుమార్, ఉపాధ్యక్షులు రాం సింగ్, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఎం. శ్రీనివాస్, కె. ప్రకాష్, చంద్రశేఖర్, రేణుక (స్టాఫ్ నర్స్), కాంట్రాక్ట్ వర్కర్స్ జనరల్ సెక్రటరీ ఇనుపనూరి నాగేశ్వరరావు, మెయిన్ హాస్పిటల్ ఫిట్ సెక్రటరీ శ్రవణ్ కుమార్, పివికే పిట్ సెక్రటరీ ధారావత్ నాగేశ్వరరావు, మెయిన్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ రాజేష్, ఆటో వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ వడ్డీ కాసులు, గోపి కృష్ణ, సుధాకర్, ఎండీ కాలనీ నివాసులు, మహిళా ఉద్యోగులు శ్వేత (ఎక్స్‌రే టెక్నీషియన్), కళ్యాణి, ప్రసూన, పెర్సి (క్లర్క్), నరేష్, మోహన్ లాల్, లక్ష్మణ్, చంద్రశేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట నారాయణ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుల నివాళి



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ఎలమద్ది వెంకట నారాయణ ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఆయన దశదిన కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యులు ఆదివారం నిర్వహించారు. వెంకట నారాయణ దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నర్వినేని పుల్లారావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరావు, గాదె కృష్ణయ్య, తెలంగాణ ఉద్యమకారులు వేల్పుల నరసింహారావులు పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలొ గాదె వీర రాఘవులు,సాయిల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** ఆగస్టు 29 నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా డివైఎస్‌ఓ పరంధామ రెడ్డి ఆదేశానుసారం అండర్ 9,అండర్ 11 బాయ్స్ అండ్ గర్ల్స్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. దీనిలో భాగంగా సుమారుగా 40 టీంలు బాయ్స్ అండ్ గర్ల్స్ ను క్రీడలు నిర్వహించారు. గెలిచిన క్రీడాకారులకు 29 ఆగస్టు రోజున మన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందివ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ కే రమేష్ ,శ్రీనివాసరావు, పప్పు, శ్రీకాంత్, హాసన్, ఉదయ్, వెంకీ, హరీష్, నాగరాజు, సాగర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మికులకు చేయూతనివ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** కార్మికుల తోపాటు అన్నీ వర్గాల ప్రజలకు చేయూతనివ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలు, భూ నిర్వాసితులకు ఈ నెల 22 తేదీన హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తోపాటు రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, విద్యుత్ శాఖా ఉన్నతధికారులు, కార్మిక సంఘాలు నియామక పత్రాలు అందజేశారు. పాల్వంచ కేటిపిఎస్ జెన్కో కోల్ ప్లాంట్ లో డిపెండెంట్ జెపిఏగా నియామక పత్రం అందుకొన్న వికలాంగుడు వడ్లానపు కిరణ్ కుమార్ ఆదివారం కొత్వాల ను కలిసి పత్రాన్ని చూపించారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేటిపిఎస్ లో ఎలాంటి కారుణ్య నియామకాలు, భూ నిర్వాసితులకు ఎలాంటి ఉద్యోగావకాశాలు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నియామకాలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే కేటిపిఎస్ జెన్కో కు లాభాలు వస్తున్నాయన్నారు. దీనితో కార్మికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కేటిపిఎస్ 7 వ దశ కార్మికులు వడ్లానపు వీర మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం పాల్వంచ శాఖ వారు ఆగస్టు 24న రక్తదాన శిబిరాన్ని 6వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ వెంకటేశ్వర్ రెడ్డి తో ప్రారంభించారు. వెంకటేశ్వర రెడ్డి రాజయోగిని బ్రహ్మకుమారీ ప్రకాష్ మని దాదీజీ 18వ పుణ్య తిథి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలిని సమర్పించారు. రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి, తీవ్ర ప్రమాదానికి గురైన వారికి రక్తం ఉపయోగపడుతుందని అడిషనల్ కమాండెంట్ స్వయంగా ఈ శిబిరంలో రక్తదానం చేశారు. బ్రహ్మకుమారీలు వారికి ఈ సందర్భంగా ప్రత్యేకమైన బహుమతిని అందించారు. ఈ రక్తదాన శిబిర కార్యక్రమంలో 90 యూనిట్ల రక్తాన్ని గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ వారికి అందించారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండలం, కేశవాపురం–జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అదేవిధంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వరరావు, అడుసుమిల్లి సాయిబాబా, శనిగారపు శ్రీనివాసరావు, చెరుకూరి శేఖర్ బాబు,దుగ్గిరాల సుధాకర్ లు పర్యవేక్షించారు.

# నిజాయితీ చాటుకున్న సత్తుపల్లి డిపో డ్రైవర్ బి. రాంబాబు

– ప్రయాణికుడు మర్చిపోయిన లక్ష రూపాయల నగదు తిరిగి అప్పగింత.

– అభినందించిన డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి .



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ప్రయాణికుడు మర్చిపోయిన లక్ష రూపాయల నగదు తో కూడిన బ్యాగును తిరిగి అప్పగించి తన నిజాయితీ చాటుకున్న సత్తుపల్లి డిపో డ్రైవర్ బి రాంబాబు ఈ 825700. ఆదివారం ఉదయం ఎంజీబీఎస్ నుండి టీ ఎస్ %ూ%4 జెడ్ 0278 సూపర్ లగ్జరీ బస్సులో జోగులాంబ గద్వాల జిల్లా దర్రూరు గ్రామానికి చెందిన ఆటో నరసింహ అనే ప్రయాణికుడు సత్తుపల్లి కి టికెట్ తీసుకొని ప్రయాణిస్తున్నాడు. సూర్యాపేట బస్టాండ్ లో భోజనానికి ఆగిన సమయంలో తన వద్ద లక్ష రూపాయల నగదుతో ఉన్న బ్యాగును మరిచిపోయి దిగిపోయినాడు . తరువాత తెలుసుకుని డ్రైవర్ బి రాంబాబు ఈ .825700 సమాచారం అందించగా డ్రైవరు వెళ్లి వెతకగా నగదుతో కూడిన బ్యాగు కనిపించడంతో జాగ్రత్తగా తన వద్ద ఉంచుకొని సత్తుపల్లి వరకు తీసుకువచ్చారు.వెనక వస్తున్న బస్సులో సత్తుపల్లి వరకు ప్రయాణించి డ్రైవర్ వద్దన్న బ్యాగును చూసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. డ్రైవర్ బి.ఆర్ బాబు తనకు దొరికిన నగదు తో కూడిన బ్యాగును స్టేషన్ మేనేజర్ జాలాది ఆనందం మరియు ఎడిసి పాటి .అప్పారావు సెక్యూరిటీ కానిస్టేబుల్ నరేష్ సమక్షంలో ఆధార్ కార్డు ఆధారంగా ప్రయాణికునికి తిరిగి నగదును అప్పగించారు. తను పోగొట్టుకున్న నగదు దొరుకు తుందని అనుకోలేదని సత్తుపల్లి డిపో డ్రైవర్ ఎంతో నిజాయితీతో తనకు డబ్బులు తిరిగి అప్పగించడం సంతోషంగా ఉందని ప్రయాణికుడు నరసింహ తెలిపారు. సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కి, ఆర్టీసీ అధికారులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుదాఘాతంతో రెండు ఆవులు మృతి

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**



మేత కోసం పంట చేల సమీ పంలోకి వెళ్లిన రెండు ఆవులు విద్యుత్ ఘాతానికి గురై అక్కడి కక్కడే మృతి చెందిన సంఘటన ముచ్చ ర్లలో ఆదివారం చోటు చేస ుకుంది. రైతులు బత్తుల ఐల య్య, బాడిశా మల ్లయ్యకు చెందిన దుక్కిటా వులు మేతకు వెళ్లిన సమయంలో అప్పటికే తెగి పడిపోయి ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లు తగిలి చనిపోయాయి. ఒక్కొక్క ఆవు రూపాయల 80000 విలువగలవని బాధిత రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. విద్యుత్ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ గెలుపులో బీసీలదే కీలక పాత్ర

– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు.



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు సత్తుపల్లిలోని బీసీ సంఘ కార్యాలయంలో బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గ్రంథాలయం చైర్మన్ ఎన్నిక తరువాత తొలిసారిగా తన సంఘ కార్యాలయానికి వచ్చినందుకు శ్రీనివాస్ వారి కమిటీ సభ్యులతో కలిసి గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు ను శాలువాతో సత్కరించి ముఖ్య కార్యకర్తలతో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీలు ముఖ్య భూమిక పోషించారని గత బి ఆర్ యస్ ప్రభుత్వం బీసీ సమాజాన్ని మోసం చేసి బీసీ నాయకత్వాన్ని అణిచివేసిందని దానితో తిరగబడ్డ తెలంగాణ బీసీ సమాజం బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేసిందని వారు తెలిపారు . గత ఎన్నికలలో నారాయణవరపు శ్రీనివాస్ నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘులు కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేశాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయం చెర్మన్ పసుపు లేటి వీరబాబు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బీసీ ల పట్ల 42% రిజర్వేషన్ కోసం చేస్తున్న పోరాటాని బీసీ సమాజం మరిచిపోదు అని దానితో పాటుగా కాంగ్రెస్ పార్టీ గెలుపు లో కీలకం గా పనిచేసిన బీసీ నాయకత్వనికి ప్రధానిత కల్పించాల్సిన బాధిత కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మీద ఉంది అని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లోజిల్లా ఉపాధ్యక్షులు మల్లెలి శ్రీనివాస్, యువజన సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మరీదు ప్రసాద్, రజక సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు విరివాడ నాగభూషణం, మోతె సుధాకర్, దుస్సా వెంకటేశ్వర్లు, తిన్నవల్లి రంగారావు,నాంచారి, గౌతమ్ తో పాటుగా వివిధసంఘాల నాయకులుఉన్నారు.

# ఎంబీఏ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం






**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

దరిపల్లి అనంత రాములు ఎంబీఏ కళాశాలలో ఎంబీఏ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కిరణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఐసెట్ 2025 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ నెల 25న ప్రారంభమయ్యే వెబ్ ఆప్షన్స్‌లో కళాశాల కోడ్ DAREμ ను మొదటి ప్రాధాన్యతగా ఎంపిక చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం 96420 96424, 88866 67138 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఆలయ స్థల దాతకు సన్మానం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఆగష్టు 24) సింగరేణి మండలం ఎర్రబోడులో ఆదివాసీలకు ప్రత్యేకంగా ఉన్న స్వయంబు ముత్యాలమ్మ తల్లి విగ్రహం ఉంది.అక్కడే ఆదివాసీలు పూజలు చేస్తుంటారు.ఆ ఆలయానికి కీర్తిశేషులు నర్సింగ్ సత్యనారాయణ-సరోజిని, నర్సింగ్ ప్రసాద్ జ్ఞాపక ార్థం వారి కుటుంబ సభ్యులు రెండు కుంటల స్థలాన్ని విరాళం ఇచ్చారు. ఈసందర్భంగా ఎర్రబోడు మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థల దాతలు నర్సింగ్ సాయిగణేష్,కవిత, పూజితల ను ఆదివాసీ పెద్దలు సన్మానించారు. ఈకార్యక్రమంలో పూనెం బాబు దొర పెండెకట్ల నాగేశ్వరరావు,పూనెం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృత దేహానికి అంత్య క్రియలు నిర్వహించిన అన్నం సేవా ఫౌండేషన్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఇటీవల ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలోని మల్లెమడుగు రైల్వే స్టేషన్ దగ్గర గుర్తు తెలియని వృద్ధుడు రైలు ఢీకొని మృతి చెందగా మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురికి తరలించి భద్రపరిచారు. ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున ఖమ్మం రైల్వే పోలీసులు మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా అన్నం ఫౌండేషన్ మార్చురిలో ఉన్న మృతదేహాన్ని వైద్యశాల సిబ్బంది రైల్వే పోలీస్ సమక్షంలో స్వాధీనం చేసుకొని బల్లేపల్లి వైకుంఠ ధామానికి తరలించి దహన సంస్కారం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

: ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**



ఏదులాపురం మున్సిపాలిటీ ఇటీవల నూతనంగా ఏర్పడిన కార్యాలయంలో ఇక నుంచి ప్రతి సోమ వారం ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసుకునేందుకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 32 డివిజన్లో గల ప్రజలు తమ సమస్యలను నేరుగా చెప్పుకునేందుకు వీలుగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

# సీతారామ పై ప్రభుత్వాల నిర్లక్ష్యం

**-నానో యూరియా పేరుతో గులక యూరియా కు కోత**

**-రామగుండం ప్యాక్టరీ లో యూరియా ఉత్పత్తి పునరుద్ధరించాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఆగష్టు 24) సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు నీళ్లు రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని సిపిఎం పార్టీ మండల నాయకులు చెప్పారు. రైతులను మోసం చేసి సీతారామ ప్రాజెక్టును వైరా పాలేరుకి అలుసంధానం చేయడం కోసం, కామేపల్లి సింగరేణి పిల్లలు మండలాలకు గోదావరి నీళ్లను రాకుండా చేసి అడ్డుకునే నాయకులు కాంగ్రెస్ నాయకులు ముగ్గురు మంత్రులు ఉండి సీతారామ ప్రాజెక్టు నీళ్లలో తీసుకరాలని వ్యక్తులయ్యారు. రాబోయే కాలంలో ఈ ముగ్గురు మంత్రులు తమ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుందని ఆదివాసి సంఘం నాయకులు తెలిపారు.సీతారామ ప్రాజెక్టుపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు విమర్శించారు. ఆదివారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపులో రైతు సదస్సు జరిగింది. ఈసదస్సులో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాల సాగుకు నీరు అందించే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడంలో 20 ఏండ్ల నుండి ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. 2000 సంవత్సరం నుంచి వరసగా మూడు సీజన్లలో వచ్చిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాగర్ ఆయకట్టు బీడు గా మారిందన్నారు.దీనికి గోదావరి జలాలు తరలింపు మాత్రమే పరిష్కారమని 2003 లో ఖమ్మం పార్లమెంట్ మాజీ సభ్యులు తమ్మినేని వీరభద్రం గోదావరి జలాలు సాధన మహా ప్రస్థానం పాదయాత్ర నిర్వహించారని గుర్తు చేశారు.రాష్ట్రం లో 2004 లో అధికారం లోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 2005 డిసెంబర్ 31 దుమ్ముగూడెం ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేసిన నేటికీ పూర్తి చేయుడంలేదన్నారు. 2016 సంవత్సరంలో కేసిఆర్ ప్రభుత్వం రిడిజైన్ పేరుతో మార్పు చేసి సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ జూలూరుపాడు మండలం చివరి వరకు పూర్తి చేసిందని తెలిపారు.తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నిధులు కేటాయింపులు లేకపోవడంతో పనులు కొనసాగడం లేదన్నారు. గోదావరి జలాలు పాలేరుకు అనుసంధానం చేయడం తోపాటు కామేపల్లి,సింగరేణి మండలాల పరిధిలో సాగు భూములు కు నీరు అందించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు సత్వరమే



పూర్తి చేయాలని లేకుంటే రైతు ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నానో యూరియా ప్రోత్సహించాలని పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యూరియా సరఫరాలో కోత విధించిందన్నారు. మిర్చి ఇతర పంటల సాగు తగ్గి పత్తి సాగు పెరగడంతో యూరియా వాడకం పెరిగిందన్నారు. యూరియా కొరతను దృష్టిలో ఉంచుకోని రామగుండం ప్యాక్టరీలో యూరియా ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆవేదన అర్ధం చేసుకోకుండా మంత్రులు యూరియా సమస్యలపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సహేతుకం కాదన్నారు.రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం ఐక్య రైతు ఉద్యమమే మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కే నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు,నాయకులు సీతారామయ్య,మాజీ సర్పంచ్ రాంబాయిమ్మ, ధనమ్మ,వెంకన్న, శ్రీనివాసరావు,రవి, వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# భర్తపై భార్య దాడి

**- భార్య దాడిలో తీవ్రంగా గాయపడిన భర్త.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





భర్తను భార్య దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పెనుబల్లి మండలం విఎం బంజర గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. వీఎం బంజర్ జంగాల కాలనీ చెందిన లక్ష్మీ అనే మహిళ తన భర్త గంగా రామ్ (51) ను విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్ర ంగా గాయపరిచింది. వివరా ల్లోకి వెళితే గంగారం లక్ష్మీ దంపతులు వియ్యం బంజర్ బుడగ జంగాల కాలనీలో నివాసం ఉంటున్నారు. భర్త గంగారాం మద్యానికి బానిస కావడంతో కొంతకాలంగా తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు తలెత్తాయి. రెండు రోజుల క్రితం భార్య లక్ష్మి తనకు దెయ్యం పట్టిందని పెద్ద పెద్దగా కేకలు వేస్తూ భర్త గంగారం పడుకున్న సమయంలో నోటిలో గుడ్డలు కుక్కి చేతులతో కర్రలతో దారుణంగా దాడి చేసింది. భార్య దాడి చేయడంతో ప్రాణ భయంతో కేకలు వేయడంతో బంధువులు, చుట్టుపక్కల వారు గమనించి తీవ్రంగా గాయపడిన గంగారమును ఆసుపత్రికి తరలించారు. తన భార్య తనపై తీవ్రంగా కొట్టిందని నోటిలో గుడ్డలు కుక్కి చేతులు విరిచి ఇనుప రాడ్డుతో దాడికి పాల్పడిందని విఎం బంజర పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఫిర్యాదుతో భార్య లక్ష్మీపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన గంగారంను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

**SWARNA BHARATHI INSTITUTE OF SCIENCE & TECHNOLOGY**
*(An Autonomous Institution & Accredited by NAAC with A+)*
Approved by AICTE, Non-Minority & Affiliated to JNTUH
Pakabanda Street, Khammam-507 002
**SBIT**

**TGEAPCET SPOT ADMISSIONS – 2025**

Applications are invited from the eligible candidates for admission into I year B.Tech. for the leftover seats after TGEAPCET - 2025 Counselling for the Academic Year **2025-26**.

**Branches: ECE & EEE**

The details of the seat availability, eligibility criteria and other norms are available on the college website: **www.sbit.ac.in/spot_admissions**. Candidates may attend for the Spot Admissions with all original certificates at **11:00 AM** on **29-08-2025** at Main Block, SBIT. Admissions will be made strictly as per the guidelines of the Convener, TGEAPCET-2025. The last date for submission of application along with copies of relevant certificates is **29-08-2025**.

Date:24-08-2025

**Dr. G. Raj Kumar**, M.Tech, Ph.D., Principal
**Sri G. Krishna**, M.Sc., M.Ed. Chairman

Mobile: **9963052872**, Ph.No.**8712112331, 8712712331**, **www.sbit.ac.in; principal@sbit.ac.in**

# ప్రైవేట్ పాఠశాల కు దీటుగా నడుస్తున్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల వేణుగోపాలనగర్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

అత్యంత నిరుపేద పిల్లలు విద్యను అభ్యసిస్తున్న వేణుగోపాల నగర్ పాఠశాలలో అనేక సౌకర్యాలు, సదుపాయాలతో ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుడిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో విద్యాబోధన జరుగుతుందని, క్రమశిక్షణతో విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగుతుందని తెలిపారు. ప్రతినెల నాలుగవ శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించి విద్యార్థులలోని ప్రతిభను పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా వారానికి మూడు గుడ్లతో మంచి రుచికరమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందిస్తున్నామని, అదేవిధంగా మూడు రోజులు రాగిజావ అందజేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం పాఠశాలలో నిర్వహించి విద్యార్థుల అభివృద్ధికి దోహదం చేస్తామని, బడిబాట సందర్భంగా ప్రతి విద్యార్థి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చేశామని, పాఠశాలకు వచ్చిన ప్రతి విద్యార్థి ప్రతిరోజు హాజరయ్యే విధంగా, ప్రతినెల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని చర్చించడం జరుగుతుంది అని తెలిపారు.




పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలను ఇవ్వడం జరుగుతుందని ,అదేవిధంగా పోటీ పరీక్షలలో పాల్గొని గురుకులాల్లో సీట్లు పొందే విధంగా విద్యార్థులకు తగు సూచనలు చేయటం జరుగుతుందని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తోటి ఉపాధ్యాయురాలు జి జ్యోతి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ జి గోపి కుమారి, 55వ డివిజన్ కార్పొరేటర్ శ్రావణి ,అదేవిధంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ జి భారతి రాణి తదితరులు సహకరిస్తారని తెలిపారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఎస్ ఆర్ బి జె ఎన్ ఆర్. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ 1972 నుంచి 1975 వరకు బిఎస్సి (బిజెడ్సి) పూర్వ విద్యార్థులు 50 సంవత్సరాల తర్వాత గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ కొరకు ఖమ్మంలోని గ్రాండ్ గాయత్రి హోటల్ నందు బంకెట్ హాల్ లో 27 మంది పూర్వ విద్యార్థులు మరియు వారి సహధర్మ చారిణులు మొత్తం 45 మంది కలుసుకున్నారు. ఉదయం 8:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పాత రోజులు గుర్తుకు తెచ్చుకొని, ఒకరినొకరు పలకరించుకొని, మెమెంటోలు ఒకరికొకరు బహుకరించుకున్నారు. హౌసీ లాంటి ఆటలు ఆడారు. ఖమ్మంలో నివసిస్తున్న ఎనిమిది మంది సహ పూర్వ విద్యార్థులు యరమళ్ళ సుదర్శన రావు (రిటైర్డ్ ఎస్బిహెచ్మేనేజర్) ఆళ్ల వెంకట రావు (రిటైర్డ్ పారా మెడికల్ ఆఫీసర్) బండి సత్యనారాయణ (రిటైర్డ్ జూడిసియల్ ఆఫీసర్) లక్ష్మణ రావు (రిటైర్డ్ ఎల్ఐసి డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్) రామారావు, వెంకటేశ్వర్లు,సుధాకర్ చర్చించుకుని, దూర ప్రాంతాల్లో ఉన్న వారిని ఫోన్ ద్వారా సంప్రదించి ఈ కలయికను ఏర్పరచు కున్నామని ఆర్గనైజింగ్ కమిటీ కోఆర్డినేటర్ వై సుదర్శన రావు




మరియు కో ట్రెజరర్ బండి సత్యనారాయణ, ఆళ్ల వెంకట్రావు తెలియజేశారు. ఈ కలయిక గురించి అందరూ చాలా ఆనందపడ్డారు. ఇలాంటి కలయిక ప్రతి సంవత్సరం జరుపుకోవాలని హైదరాబాద్ లో నివసిస్తున్న వాళ్ళు 2026 లో అక్కడ జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు.

# రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అమలు...

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-57వ డివిజన్ లో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, ఆదివారం ఖమ్మం 57వ డివిజన్ రమణ గుట్ట ప్రాంతంలో 2 కోట్ల 36 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 57వ డివిజన్ ప్రాంతంలో పేదలు ఎక్కువ ఉన్నారని స్థానిక నాయకులు కోరగా ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను అధికంగా ఇక్కడ కేటాయించడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో 2000 ఇండ్లు మంజూరు చేస్తే కేవలం 57వ డివిజన్ పరిధిలో 200 పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సాధ్యం ఉన్నంత వరకు కృషి చేస్తామని అన్నారు. రాజకీయాలకతీతంగా నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా చూడాలని, డివిజన్ లో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, ఒకసారి చేసిన అభివృద్ధి పని పది కాలాల పాటు నిలిచి పోవాలని అన్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని, వర్షాకాలం ముగిసిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను పేదల ఇంటి వద్దకు వెళ్లి అందించాలని అన్నారు.




కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ పేదల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి తుమ్మల కృషి ఫలితంగా 230 మంది లబ్ధిదారులకు 57వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం సరఫరా, రేషన్ కార్డులను జారీ చేశామని అన్నారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, ఇండోర్ పట్టణంలో పాటిస్తున్న పారిశుధ్య చర్యలను మన ఖమ్మం నగరంలో కూడా అమలు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. మురుగు కాల్వలలో ప్లాస్టిక్ కవర్లు పడేయవద్దని అన్నారు.

అనంతరం మంత్రి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## 26న టియు డబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం నగర కమిటీ కార్యవర్గ సమావేశం



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
: ఈనెల 26 తేదీన టియు డబ్ల్యుజె(ఐజేయు) ఖమ్మం నగర కమిటీ కార్యవర్గ సమావేశం జడ్పీ గెస్ట్ హౌస్ లో నిర్వహిస్తున్నట్లు నగర కమిటీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కమిటీ తొలి నగర కమిటీ కార్యవర్గ సమావేశం ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం గం10.30 సమావేశం ఏర్పాటు చేసేమని ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం నారాయణ జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణు గోపాల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి నర్వనేని వెంకట్రావ్ జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర రావు , కార్యదర్శి మైసా పాపా రావు కోశాధికారి నాగండ్ల శివ మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు , స్తంభాద్రి సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు భూపాల్ కార్యదర్శి మహేందర్ గారు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నామ పురుషోత్తం శీలం శ్రీనివాసు కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి మరియు వివిధ పత్రికల బ్యూరోలు, స్టాపర్లు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమావేశానికి మిత్రులందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నడక వల్ల కలిగే ప్రయోజనాలు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఉదయం నడక ఆరోగ్యానికి అన్నివిదాల మేలు చేస్తుందని నడక అనేది గుండె జబ్బులు, అధిక రక్తపోటు, మధుమేహం వంటి అనేక ఆరోగ్య సమస్యలను నివారించడానికి ఉదయం నడక వ్యాయామము యోగా లాంటి సాదనలు సహాయపడుతాయని. నడక వల్ల ఎముకలు మరియు కండరాలను బలోపేతం చేస్తుందని, ఆరోగ్యకరమైన బరువును తగ్గించడానికి నడక సహాయపడడమేకాక మానసిక స్థితిని మెరుగుపర్చి శరీర శక్తి స్థాయిలను పెంచుతుందని. నడక అనేది సులభంగా చేయగల వ్యాయామని ప్రతిరోజూ ఉదయం నడక తప్పని సరిగా చేయాల్సిందేనని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు వారి అనుభవాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం నడక సాదన పూర్తి చేసుకున్న అనంతరం ఈవిధంగా అన్నారు. క్రమం తప్పకుండా నడవడం వల్ల హృదయ స్పందన రేటు పెరిగి రక్త ప్రసరణ మెరుగుపడడమే కాకుండా, రక్తపోటు తగ్గి గుండె సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నడక అదనపు శరీర కొవ్వును కరిగిస్తుంద న్నారు. నడక వలన రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని, ఇది మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తుందన్నారు. నడక వల్ల ఎముకలు మరియు కండరాలను బలోపేతం చేస్తూ శరీర ఒత్తిడి నిరాశను తగ్గించడంలో సహాయపడుతుందని, మానసిక స్థితిని పెంచుతుందన్నారు. శారీరక శ్రమ ఆత్మగౌరవాన్ని పెంచుతుందని. దినచర్యలో నడకను భాగంగా చేసుకోవడం ద్వారా అనేక ప్రయోజ నాలను పొందవచ్చుని.కొత్త స్నేహితులను సంపాదించుకోవచ్చని తెలియజేశారు.అందువల్ల వయసుతో నిమిత్తం లేకుండా ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ ఉదయం సాయంత్రం నడక సాదన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు మంద వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాస్, గంగవరపు వీరభద్రం,పాటి శ్రీనివాస్, రవి, తాళ్ళూరి సత్యనారాయణ, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపులో బీసీలదే కీలక పాత్ర

**– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు సత్తుపల్లిలోని బీసీ సంఘ కార్యాలయంలో బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గ్రంథాలయం చైర్మన్ ఎన్నిక తరువాత తొలిసారిగా తన సంఘ కార్యాలయానికి వచ్చినందుకు శ్రీనివాస్ వారి కమిటీ సభ్యులతో కలిసి గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు ను శాలువాతో సత్కరించి ముఖ్య కార్యకర్తలతో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీలు ముఖ్య భూమిక పోషించారని గత బి ఆర్ యస్ ప్రభుత్వం బీసీ సమాజాన్ని మోసం చేసి బీసీ నాయకత్వాన్ని అణిచివేసిందని దానితో తిరగబడ్డ తెలంగాణ బీసీ సమాజం బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేసిందని వారు తెలిపారు . గత ఎన్నికలలో నారాయణవరపు శ్రీనివాస్ నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాలు కాంగ్రెస్ గెలుపు కోసం



పనిచేశాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయం చెర్మన్ పసుపు లేటి వీరబాబు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బీసీ ల పట్ల 42% రిజర్వేషన్ కోసం చేస్తున్న పోరాటాని బీసీ సమాజం మరిచిపోదు అని దానితో పాటుగా కాంగ్రెస్ పార్టీ గెలుపు లో కీలకం గా పనిచేసిన బీసీ నాయకత్వనికి ప్రధానిత కల్పించాల్సిన బాధిత కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మీద ఉంది అని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లోజిల్లా ఉపాధ్యక్షులు మల్లెలి శ్రీనివాస్, యువజన సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మరీదు ప్రసాద్, రజక సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు విరివాడ నాగభూషణం, మోతె సుధాకర్, దుస్సా వెంకటేశ్వర్లు, తిన్నవల్లి రంగారావు,నాంచారి, గౌతమ్ తో పాటుగా వివిధసంఘాల నాయకులుఉన్నారు.

# రైతులకు అవసరమైన మేరకు యూరియా అందించాలి

-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరా పెంచాలి

-యూరియా పంపిణీలో బయోమెట్రిక్ విధానం తొలగించాలి.

-సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్



**సూర్య న్యూస్ వైరా :-**

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అవసరమైన మేరకు యూరియా అందించడంలో కేంద్ర, ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందాయని, రాష్ట్ర ప్రభుత్వానికి ముందు చూపు లేక యూరియా అందాకా రైతులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం వైరాలో డివిజన్ సోషల్ మీడియా మండల బాధ్యుల సమావేశం బాజోజి రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం కావాలని ఉద్దేశపూర్వకంగా తెలంగాణకు తగిన స్థాయిలో యూరియా అందించకుండా దేశానికి అన్నం పెట్టే రైతన్నలను ఇబ్బందులకు గురి చేస్తూ కుటిల రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తుగా వరి, పత్తి తదితర పంటలు సాగు భూమి అంచనా ఉన్నా కూడా ముందు చూపు లేకుండా పోయిందని, యూరియా అవసరాన్ని గుర్తించకుండా ఆందోళన చేస్తున్న రైతులను అవమానించే విధంగా మంత్రులు, అధికార పార్టీ నాయకులు మాట్లాడటం సబబు కాదని ఆయన గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే యూరియా సరఫరాను పెంచాలని, రైతులకు సరిపడేలా అవసరమైన యూరియా అందించాలని, యూరియా పంపిణీలో బయోమెట్రిక్ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను, అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని యూరియా ఎరువుల కోసం ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా డివిజన్ బాధ్యులు గుడిమెట్ల మోహన్ రావు, చెరుకుమల్లి కుటుంబరావు, బదావత్ శ్రీనివాసరావు, అజ్మీరా సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై కత్తితో దాడి చేసిన భర్త

- అనుమానమే కారణముంటున్న స్థానికులు





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

భార్యపై అనుమానంతో కత్తితో దాడి చేసిన సంఘటన మధిర మండల పరిధి లో మాటూరు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. మాటూరు గ్రామానికి చెందిన చిల్ల సూర్యనారాయణ (లారీ డ్రైవర్.) అనాథ ఐన సాయి నాగలక్ష్మిని పేమ వివాహం చేసుకున్నాడు. వారి దంపత్య జీవితం మొదట్లో సజావుగా సాగింది. దానికి ప్రతిఫలంగా వారికి ఇద్దరు మగపిల్లలు, ప్రస్తుతం సాయి నాగలక్ష్మి ప్రెగ్నన్ట్. సూర్యనారాయణ త్రాగుడుకు బానిససై సరిగా పనికి పోకా ఆర్థిక ఇబ్బందులతో తరచూ భార్య సాయి నాగలక్ష్మి తో గొడవపడుతుండేవాడు. అదికాకా ఇప్పుడు అనుమానం అనే పెనుభూతం తో భార్య సాయి నాగలక్ష్మి తో గొడవ పడి మారుణయుద్ధంగా చికెన్ కోటే కత్తితో డాడీ చేసి మెడ పై గాయ పరిచ్చాడు. దాంతో అరుచుకొంటూ వీధిలోకి వచ్చిన అపస్మారస్థితిలో పడి ఉన్న సాయి నాగలక్ష్మిని స్థానికులు అంబులెన్సు లో దవాఖానకు తరలించారు. అనంతరం సూర్యనారాయణ అక్కడి నుంచి పారిపోయాడు. సమాచారం తెలుసుకున్న మధిర రూరల్ ఎసై లక్ష్మిభార్గవి ఘటనా స్థలానికి చేరుకొని స్థానికులను విచారించాగా ఏడాది క్రితం కూడా అనుమానంతో ఆమె తలపై రోకలిబండతో దాడికి పాల్పడ్డట్టుగా విషయం తెలుసుకొన్న ఎసై లక్ష్మిభార్గవి చిల్ల సూర్యనారాయణ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నబాబు మృతి

-నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కొమ్మినేపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకులు శివరాత్రి చిన్నబాబు (24) శనివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి కాంగ్రెస్ పార్టీ నేతలు పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. గ్రామంలో అంతిమయాత్ర భారీగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ నరసింహ నాయక్, దమ్మాలపాటి సత్యనారాయణ, మద్దినేని రమేష్ బాబు, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు చల్లా మల్లయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్ల వేణు, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు డి హనుమంతరావు గ్రామ శాఖ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య, చల్లా మల్లయ్య, బండి ఉపేందర్, బత్తుల వీరబాబు దేరంగుల తిరపయ్య, తురక బిక్షం, బత్తుల ఉపేందర్ పాల్గొన్నారు.

# ఎంబీఏ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-**

దరిపల్లి అనంత రాములు ఎంబీఏ కళాశాలలో ఎంబీఏ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కిరణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసెట్-2025 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ నెల 25న ప్రారంభమయ్యే వెబ్ ఆప్షన్స్‌లో కళాశాల కోడ్ డేర్ ను మొదటి ప్రాధాన్యతగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 96420 96424, 88866 67138 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# పోచమ్మతల్లి ఆలయంలో మండప నిర్మాణానికి కర్ర ప్రతిష్ఠ

-హాజరైనా మాజీ కౌన్సిలర్ యూసుఫ్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేయర్ న్యూస్)-**

గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని గాజులరాజం బస్తీ 57వ డివిజన్ లోని పోచమ్మతల్లి ఆలయంలో మండప నిర్మాణానికి జరిగిన కర్ర ప్రతిష్ట పూజా కార్యక్రమంలో మాజి వార్డ్ కౌన్సిలర్, సిపిఐ పట్టణ 3టౌన్ ఏరియా కార్యదర్శి ఎండీ. యూసుఫ్, గడ్డం. రాజయ్య ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా యూసుఫ్ మాట్లాడుతూ పిల్లలు పెద్దలు అందరూ ఎంతో ఇష్టం గా చేసుకునే పండగ వినాయకుడి పండగ అని తొమ్మిది రోజులు గణపతి పూజలను అందుకొని ప్రజలందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలను సమకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోషమ్మ టెంపుల్ ఛైర్మెన్ గడ్డం. ప్రభాకర్, గడ్డం. సతీష్, దాసరి. కుమార్, కాటుకూరి. రాయాలింగు, ఇంఢ్ల. రామస్వామి,పిల్లి. రామస్వామి, రాజారామ్, ఎరువ. శివ కుమార్, యాకయ్య, రచ్చ. నర్సయ్య,పెద్ద పల్లి. శంకర్, పెద్దపల్లి. లాలయ్య , మల్లయ్య, వీరాస్వామి, సరిత, యూత్ సభ్యులు సాయి, రోహిత్, పవన్, తేజ, నరేష్, శెట్టి. నాగేష్ శంకర్, రాము, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత



**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై సోమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తెల్లవారుజామున ఆళ్లపల్లి మండల పరిధిలోని బాటన్ననగర్ నుంచి పోలారం గ్రామానికి గుట్టు చప్పుడు కాకుండా రాత్రికి రాత్రికే అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

# మండపానికి కదిలిన గణపయ్య



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) -**

గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శ్రీనగర్ పంచాయతీ లో నవరాత్రులు ఘనంగా పూజలు అందుకోబోతున్నగరికె ప్రియుడు గౌరి తనయుడు బొజ్జ గణపయ్య విజయ విఘ్నేశ్వరుడికి శ్రీనగర్ సీనియర్ మాజీ తాజా ఎంపీటీసీ కొల్లు పద్మ కొబ్బరికాయ కొట్టి మండపానికి వాహనాన్ని కదిలించారు. అంగరంగ వైభవంగా శోభాయమానంగా మహిళలు అందరూ కలిసి ఆనందోత్సాహాలతో బొజ్జ గణపయ్య ని మండపానికి తీసుకెళ్ళారు.

# ప్రేమపేరుతో దగ్గరై..పెళ్లి చేసుకుని దూరమై..యువతి ప్రాణం తీసిన లవ్‌స్టోరీ

**- ప్రేమ పేరుతో అమాయక యువతి బలి**


**-మహిళల రక్షణకు ఎన్ని చట్టాలు ఉన్నాగాని నిత్యం ఏదోచోట ఇలాంటి వార్తలు వినపడుతూనే ఉన్నాయి**

**-ప్రేమ పేరుతో మరొకరు మోసపోకుండా ఉండాలంటే నిందితుడుని తక్షణమే ఉరితీయాలి అంటున్న బాధిత కుటుంబ సభ్యులు.**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

వారిద్దరిది ఒకే ఊరు.. కానీ కులాలు వేరు...అయినా ప్రేమించు కున్నారు. పెద్దలను కాదని ఇంట్లోంచి వెళ్లిపోయారు. కానీ, పెద్దలు వారికి సర్దిచెప్పి ఇంటికి తీసుకువచ్చారు. అబ్బాయి వేరే పెళ్లి చేసుకున్నాడు. అమ్మాయి మరో వృత్తిలో స్థిరపడింది. ఇంతవరకు బానే ఉన్నా...ఈ రాఖీ పౌర్ణమి మళ్లీ ఇద్దరిని కలిపింది. కలిసి బతకాలని నిర్ణయించుకున్నారు. వైజాగ్ వెళ్లిపోయారు. కానీ, అనుహ్యంగా ఆ అమ్మాయి సూసైడ్ చేసుకుంది.ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ కు చెందిన. మేడ నరేశ్, కొల్లపూడి రమ్య ఇద్దరు గత కొన్నేళ్ల క్రితం ప్రేమించుకున్నారు. తమ ప్రేమ విషయం ఇంట్లో తెలియడంతో ఇద్దరూ ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. కానీ,పెద్దలు వారిని తిరిగి ఇంటికి తీసుకొచ్చారు. ఆ సమయంలో యువతి మైనర్ కావడం, కులాలు కూడా వేరు కావడంతో వారి కుటుంబ సభ్యులు పెండ్లికి ఒప్పుకోలేదు. ఆ తర్వాత పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. రమ్య, నరేష్ కలవడం మాట్లాడుకోవడం, కలుసుకోవడం కానీ చేయరాదని పెద్దల సమక్షంలో తీర్మానించారు. అలా కొంతకాలం గడించింది. నరేష్ తల్లిదండ్రులు అతనికి, వేరే యువతితో పెండ్లి జరిపించారు. అదే సమయంలో ఇంటర్ వరకు చదివిన రమ్య ఈ గొడవతో చదువు ఆపేయాల్సి వచ్చింది. కొంతకాలం గ్రామంలో వ్యవసాయ పనులకు వెళ్లిన రమ్య ఆ తర్వాత, హైదరాబాద్ చేరుకుని ఓ మెడికల్ షాప్ లో పనిచేస్తుంది. నరేష్ సైతం హైదరాబాద్ చేరుకుని మెడికల్ ఫార్మా కంపెనీలో పని చేస్తున్నాడు. నరేష్ పెండ్లి అనంతరం ప్రేమ వ్యవహారం మర్చిపోయి, రమ్య, నరేష్ ఎవరి పని వారు చేసుకుంటున్నారని అందరూ అనుకున్నారు. అక్కడ ఇద్దరు కలుసుకున్నది లేనిది తెలియదు కానీ ఇటీవల రాఖీ పండుగ సందర్భంగా ఇద్దరూ తిరిగి గ్రామానికి వెళ్లారు.రాఖీ పండుగ ముగిసిన అనంతరం రమ్య హైదరాబాద్ తిరిగి వెళ్తున్నాననీ ఇంట్లో చెప్పి బయలుదేరింది. అప్పటికే ఫోన్ కాంటాక్ట్ లో ఉన్న నరేష్ సూర్యాపేటలో రమ్యను కలిశాడు. మళ్లీ ఇద్దరూ కలిసి జీవించాలనుకున్నారు. అటునుంచి అటే వైజాగ్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఇద్దరూ మొబల్ స్విచ్ ఆఫ్ చేశారు.వెళ్తూ వెళ్తూ విజయవాడలో ఆగి నరేష్ రమ్య మెడలో తాళి కట్టాడు. అనంతరం అక్కడి నుంచి వైజాగ్ చేరుకున్న వాళ్ళు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఓ రూమ్ రెంటుకు తీసుకొని ఆ రూమ్ లో ఉంటున్నారు. ఈ నెల 22న నరేష్ తన మ్యారేజ్ డే సందర్భంగా, రమ్యను వైజాగ్ లోనే ఉంచి, నరేశ్ తన స్వగ్రామమైన ఎర్రగడ్డ వచ్చి వచ్చి మ్యారేజ్ డే సెలబ్రేషన్స్ జరుపుకున్నాడు అయితే ఖమ్మం వచ్చిన నరేష్ తిరిగి వైజాగ్ వెళ్లలేదు. పైగా రమ్య ఎన్నిసార్లు కాల్ చేసినా, మెసేజ్ లు పెట్టినా సమాధానం ఇవ్వలేదు. దీంతో మోసపోయానని గ్రహించిన రమ్య, మనస్థాపానికి గురై సూసైడ్ లెటర్ రాసి ఆత్మహత్యకు పాల్పడింది . విషయం తెలుసుకున్న వైజాగ్ పోలీసులు.. మృతురాలు వద్ద లభ్యమైన లగేజ్ బ్యాగ్, మొబైల్ ఫోన్ ఆధారంగా,తిరుమలాయపాలెం మండలంలోని, ఎర్రగడ్డ గ్రామానికి చెందిన యువతి గా గుర్తించారు. వెంటనే స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ కు సమాచారం తెలిపారు.





విచారణ చేపట్టిన ఎస్సై జగదీష్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులతోపాటు, పోలీస్ స్టేషన్ సిబ్బందిని సైతం వైజాగ్ పంపించారు.

అక్కడే రమ్య మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం, స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేశారు.ఇదిలా ఉంటే.. రాఖీ పండుగ అనంతరం నరేష్ కనిపించకుండా పోయాడని నరేష్ తల్లిదండ్రులు ఇటీవల స్థానిక తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు సైతం పెట్టారు. విచారణ సైతం చేపట్టినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు. అయితే 22న నరేష్ తిరిగి స్వగ్రామమైన ఎర్రగడ్డ వచ్చిన తర్వాత ఏం జరిగింది. మిస్సయిన నరేష్ తిరిగి వచ్చినట్లు పోలీసులకు సమాచారం లేదా? తిరిగి వచ్చిన నరేష్ ఇంట్లో వారికి ఏం చెప్పాడు. రమ్య ఫోన్ ఎత్తకపోవడానికి కారణం ఏంటీ ? అనేది చిక్కుముడిగా ప్రశ్నలుగా మిగిలాయి. పోలీసుల విచారణలో పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# వ్యవసాయ కూలీలకు ఉపాధి కరువు పనులు కల్పించాలి..

## -కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తేవాలి..

## -ఎన్నికల హామీలన్ని నెరవేర్చాలి - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఆగష్టు 24)వ్యవసాయ యంత్రీకరణతో వ్యవసాయ పనులు తగ్గాయి.ఏదాదికేదాది ఉపాధి హామీ పథకం కు నిధులు కుదిస్తుండటంతో కూలీలకు ఉపాధి కరువతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ లు తెలిపారు. ఆదివారం కారేపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ జరిగింది. ఈమహాసభలో వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా వ్యవసాయ కూలి రేట్లు పెరగటం లేదన్నారు. వ్యవసాయ కూలీలు ఐక్యతతోనే కూలీ రేట్లు పెంచుకోవటం సాధ్యమన్నారు. కూలి రేట్లు పెంపుతో పాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంకు బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తుందని, పథకం అమలులో కొత్త నిబంధనలు విధించి కూలీలకు ఉపాధి దూరం చేస్తుందన్నారు.ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నంలో భాగంగా మోడి ప్రభుత్వం రూ. 50.60 లక్షల కోట్ల బడ్జెట్ లో కేవలం రూ.69 వేల కోట్లు కేటాయించి ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కాకుండా అన్యాయం చేస్తుందని విమర్శించారు . పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టాన్ని అమలు జరపటంలో ప్రభుత్వాలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయని, ఏళ్ల తరబడి పోడు సాగు చేస్తున్న గిరిజనేతరులకు నేటికి హక్కు పత్రాలు ఇవ్వలేదన్నారు. పోడు సాగు చేస్తున్న గిరిజనేతరులకు హక్కు పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. పోడు సాగు పై ఆంక్షల తో పేదలను వ్యవసాయం దూరం చేసే ప్రయత్నం కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్లాంటేషన్ పేరుతో పేదల భూమి లాక్కొని,ప్రత్యామ్నాయ భూమి చూపించకుండా ఫారెస్ట్, పోలీస్ నిర్బంధాలు ప్రయోగిస్తుందన్నారు. వ్యవసాయ కార్మికుల భద్రత ,రక్షణ,కోసం సమగ్ర కూలి చట్టం తేవాలని, ఆ చట్టం అమలుకి గ్రామపంచాయతీలను వేదికలుగా నిర్ణయించాలన్నారు. కేరళ తరహాలో కూలీలందరినీ పంచాయతీ పరిధిలో నమోదు చేసి పనులన్నింటికీ రేట్లు నిర్ణయించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు, మహిళలకు నెలకు రూ.2500 హామీ అమలు ఊసే ఎత్తటం లేదన్నారు. ప్రజలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు. పేదలకు నిత్యావసర వస్తువులను అందించే చౌకదుకాణాలను కేవలం బియ్యం పంపిణీ కేంద్రాలు మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. చౌకదుకాణాల ద్వారా నిత్యావసర వస్తువులు అన్ని అందించాలని డిమాండ్ చేశారు.

..వ్యకాస మండల కమిటి ఎన్నిక..

వ్యవసాయ కార్మిక సంఘం నూతనకమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు కేసగాని ఉపేందర్, కార్యదర్శి యనమనగండ్ల రవి లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు, తాళ్లపల్లి కృష్ణ కొండబోయిన నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ కే.నరేంద్ర, తుమ్మెజు రాంమ్మూర్తి, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు,ఐద్వా కార్యదర్శి కే.ఉమావతి, కరపటి రాంబాయి, సూరబాక ధనమ్మ చల్ల మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 న పెన్షన్ విద్రోహదినంగా పాటించాలి

**-తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ**



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

టీజీవో జిల్లా కార్యవర్గ సమావేశం టీజీవో భవన్ నందు కస్తాల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర టి.జీ. ఈ.జే ఏ సి ప్రకటించిన కార్యచరణ ప్రకారం సెప్టెంబర్ 1 వ తేదీ పెన్షన్ విద్రోహ దినాన్ని నిర్వహించాలని, దీనిలో భాగంగా జిల్లా ఐడిఓసి కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నల్ల బ్యాడ్జీలు నల్ల డ్రస్సులతో నిరసన కార్యక్రమా లను నిర్వహించాలని, అనంతరం హైదరాబాదులో పబ్లిక్ గార్డెన్లో జరిగే కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున గెజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 18 వ తారీకున ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగే బస్సు యాత్రలలో ఉద్యోగులు అత్యధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ తెలిపారు. అక్టోబర్ 12 న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో సకల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తీర్మానించడం జరిగింది. ఈ నెలలో టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యవర్గ సభ్యుల పదవీ విరమణ గురించి చర్చించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కు వారు చేసిన కృషి ఉన్నతమైనదని వారి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేయాలని తీర్మానించారు.టి.జీ.ఈ హైట్స్ లో గెజిటెడ్ అధికారుల భాగస్వామ్యానికి అందరూ కృషి చేయాలని నిర్ణయించారు.ఈ సమావేశం లో కార్యదర్శి మోదుగు వేలాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి శ్రీనివాస్ అసోసియేట్ అధ్యక్షులు, కొండపల్లి శేషు ప్రసాద్ ట్రెజరర్ , టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రెటరీ డాక్టర్ పి విజయ్ కుమార్,టి.జీ. ఓ మహిళా అధ్యక్షురాలు, శ్రీమతి. జి . ఉషశ్రీ కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్ పుష్పరాజ్ వై మంజుల, తమ్మిశెట్టి శ్రీనివాస్, గోపాలకృష్ణ, కనపర్తి వెంకటేశ్వర్లు, జి రమేష్, మోదుగు వెంకటేశ్వర్లు, తాజుద్దీన్, చంద్రకళ, ఎస్ నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవం

**- ప్రముఖ కవి మాల్యశ్రీకి భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం ప్రదానం**


**- కథల, కవితల సంకలనాలు ఆవిష్కరణ**

**- బాల కథలకు, కవులకు, విజేతలకు నగదు పురస్కారాలు అందజేత**

**-పురిమళ్ల సునంద సాహిత్య సేవ అద్వితీయం**

**- ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు**








**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మంలోని ప్రముఖ సాహిత్య సంస్థ పురిమళ్ల ఫౌండేషన్ 7వ వార్షికోత్సవ మహోత్సవం ఆదివారం మంచికంటి మీటింగ్ హాల్‌లో వైభవంగా జరిగింది. నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో బహుమతులకు ఎంపికైన కథల, కవితల పుస్తకాన్ని, బాల కవులు రాసిన కథలు, కవితలతో రూపొందిన సంకలనాన్ని అతిథులు ఆవిష్కరించారు. తొలుత ముఖ్య అతిథి, ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ పురిమళ్ల సునంద చేస్తున్న సాహిత్య సేవ అభినందనీయమని, అద్వితీయమని పేర్కొన్నారు. ఏడేళ్లుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వర్ధమాన రచయితలతో పాటు, బాల కవులను, కథకులనూ పోత్సహించడం అభినందించదగ్గ విజయమని పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ కవులు రవిమారుత్, ఆనందాచారి, పుప్పాలకృష్ణమూర్తి, ప్రముఖ రచయిత్రులు రమాదేవి కులకర్ణి, మూర్తి శ్రీదేవి, విశ్మైక ప్రసంగిస్తూ పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు పురిళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు చేస్తున్న సేవలను కొనియాడారు. పురిమళ్ల పౌండేషన్ ఉద్ధేశ్యాన్ని, లక్ష్యాలను వ్యవస్థాపకులు పురిమళ్ల సునంద వివరించారు. కథల, కవితల పుస్తకాన్ని అక్షరాల తోవ నిర్వాహకులు రాచమళ్ల ఉపేందర్ సమీక్షించారు. తొలుత తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతంతో సభ ప్రారంభమైంది

**- పురస్కారాలు ప్రదానం**

ప్రతి ఏటా అందచేస్తున్న భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని ప్రముఖ రచయిత మాల్యశ్రీకి అతిధుల చేతుల మీదుగా అందచేసి సన్మానించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన కథకులకు, కవులకు పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఆ తర్వాత బాలసాహిత్యంలో రాణించి పోటీల్లో విజేతలకు బాల కవులకు, కథలకు సన్మానం చేశారు. అనంతరం విజేతలు తమ స్పందనలు తెలిపారు. ఈ సభకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కవులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, కవయిత్రి తాళ్ళూరి లక్ష్మి, కవులు దేవేంద్ర, కన్నెగంటి వెంకటయ్య, సయ్యద్ షఫీ, పోతగాని సత్యనారాయణ, కొత్తపల్లి శేషు, కపిల రాంకుమార్, కంచర్ల శ్రీనివాస్, మేడగాని శేషగిరి, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఐనాల సైదులు, కోండ్రు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణతో రోస్టర్ పాయింట్ల తో విద్య ఉపాధి ఉద్యోగాలలో మాలలకు తీవ్ర అన్యాయం

**-ఖమ్మంలో త్వరలో జరుగు మాల వనమహోత్సవానికి మంత్రి వివేక్ కు**

**-గుంతేటి వీరభద్రయ్య ఆహ్వానం**



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
ఆగస్టు 24 ఖమ్మం నగరం తెలంగాణ రాష్ట్రంలో మాలలు ఎవరికి వారుగా సొంత సంఘాలు ఏర్పాటు చేసుకొని నాయకత్వం కొరకు మాల మహానాడు పేరుమీద కార్యక్రమాలు నిర్వహించడం వలన భవిష్యత్తులో మాలల ఉనికికే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ వలన మన విద్యార్థులకు మాల ఉద్యోగులకు రోస్టర్ పద్ధతి ద్వారా తీరని అన్యాయం జరుగుతుంది రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని మాల సంఘాలు ఒకే గొడుగు కిందికి వచ్చి మాల మహానాడు పేరుమీద వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అలాగే ఒక్కో జిల్లాలో ఐదు ఆరుగురు అధ్యక్షులుగా జాతీయ అధ్యక్షులుగా ఎవరికివారు చేసుకుంటున్నారు ఈ పరిస్థితిని మనమందరం చూస్తూనే ఉన్నాం అందువలన మనమందరం క్రితం లో ఐక్యంగా మాలల సింహ గర్జన రాష్ట్రం సదస్సును నిర్వహించి పాలకవర్గాల గుండెల్లో పరుగులు పెట్టించాము భవిష్యత్తులో కూడా మరో మారు మాలల సత్తా నిరూపించుటకు ముందుగా జిల్లాల వారీగా మేధావులు స్త్రీలు ఉద్యోగులు విద్యార్థులు యువజనలతో ప్రజా సంఘాలతో ఆత్మీయ సమ్మేళన జరిపి హైదరాబాద్ నడిబొడ్డు వర్గీకరణ వ్యతిరేక పోరాటం సింహ గర్జన మహాసభను జరపాలని భారత రాజ్యాంగం కల్పించిన ఉమ్మడి రిజర్వేషన్లను యధాతరంగా ఉంచుటకు ఏకమై ఐక్యంగా కదిలి రావాలని మన ప్రియతమ నాయకులు వివేక్ తో హైదరాబాదులో తన నివాసంలో ముచ్చటించడం జరిగింది దానికి వారు కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంతెటి వీరభద్రయ్య మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలమల హసేన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరివి దయానంద్, మాల మహానాడు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటేశ్వర్లు, మాల మహానాడు విద్యార్థి నాయకులు సాలె నితీష్ కుమార్, యువజన నాయకులు శ్రీనివాస్ పాల్గొని త్వరలో ఖమ్మంలో జరిగే వన మహోత్సవానికి మంత్రి వివేక్ వెంకటస్వామి ని ఆహ్వానించడం జరిగింది అలాగే ఖమ్మం జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు ఎక్కువ మొత్తంలో ప్రతిష్టించాలని వారు కోరడం జరిగింది మీరు అన్నట్టుగాను అధిక మొత్తంలో అంబేద్కర్ విగ్రహాలను మీచేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది అలాగే భారత రాజ్యాంగం కల్పించిన వెసులుబాటును ఉపయోగించుకొని అత్యున్నత న్యాయస్థానంలో ఎస్సీ వర్గీకరణను రద్దు చేసే వరకు ఉద్యమించాల్సిందిగా కోవడం జరిగింది.

# మాజీ సర్పంచ్ వెంకట్రావమ్మ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఎర్రుపాలెం -సూర్య మేజర్ న్యూస్...**



ఎర్రుపాలెం మండలం, సఖినవీడు గ్రామ మాజీ సర్పంచ్ సూరనేని వెంకట్రా వమ్మ ఆదివారం ఉదయం కన్నుమూశారు. ఆమె మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే వారి భర్త, మాజీ వైస్ ఎంపీపీ రామకోటేశ్వరరావుకు నామ ఫోన్ చేసి పరామర్శించారు. గ్రామ అభివృద్ధి కోసం సూరనేని వెంకటరావమ్మ చేసిన కృషి, సామాజిక సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె మరణం గ్రామానికి, కుటుంబ సభ్యులకు తీరని లోటు అని నామ పేర్కొన్నారు. ఈ సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.

# ఖమ్మం జిల్లాకు చారిత్రాత్మకంగా 14 ఎకరాలలో రెండు క్రికెట్ మైదానాలు




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ద న్యూ ఖమ్మం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కే ఎల్ సి నందు జీళ్ళ చెరువు ( అగ్రహారం గ్రామము సూర్యాపేట హైవే ప్రక్కన నూతనంగా నిర్మించబడుతున్న క్రికెట్ మైదానా లకు సంబంధించిన విలేకరుల సమావేశం నిర్వహించారు . ఇది ఖమ్మం జిల్లాకు చారిత్రాత్మకంగా నిలుస్తుందని అన్నారు . ఖమ్మం పట్టణం నుండి సుమారుగా 18 కిలోమీటర్ల దూరంలో గల ఆగ్రహారం గ్రామము లో 14 ఎకరాల స్థలంలో రెండు క్రికెట్ మైదానాలు జిల్లా స్థాయి , రాష్ట్రస్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి క్రికెట్ ఆటకు సరిపోయే విధంగా నిర్మించడం జరుగుతుందన్నారు . అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల క్రీడాకారు లలో ఉన్న సృజనాత్మకతను పెంపొందించుట కు 10 ప్రాక్టీస్ నెట్స్ లను మరియు స్విమ్మింగ్ పూల్ రూపొందించుచున్నాము అని ఇంతటి బృహత్తరమైన కార్యక్రమమును ద న్యూ ఖమ్మం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్నట్టు ప్రెసిడెంట్ బుర్రి నాగేశ్వరరావు తెలియజేశారు . అసోసియేషన్ కార్యనిర్వాహణ అయిన ఎండి మసూద్ అసోసియేషన్ యొక్క జర్నీని క్లుప్తంగా వివరిస్తూ 1998 సంవత్సరంలో స్థాపించిన ఈ సంస్థ యొక్క ఉద్దేశాన్ని వంతుల వారీగా వివరిస్తూ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అని గ్రామీణ ప్రాంతంలో గల క్రీడాకారులను మంచి శిక్షణ ఇస్తూ గ్రామస్థాయి నుండి జిల్లా మరియు రాష్ట్రస్థాయి వరకు అదేవిధంగా అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా రూపొందించడం సర్టిఫైడ్ మరియు సీనియర్ కోర్తులచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు . శిక్షణ పొందుతున్న అటువంటి క్రీడాకారులకు , నిపుణులు అయిన జాతీయస్థాయి క్రీడాకారులతో సూచనలు మరియు సలహాలను క్రికెట్ యొక్క మెలకువలను నేర్పించడం జరుగుతుంది . అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ డి కాసిం పాషా నూతనంగా నిర్మించబోతున్న క్రికెట్ మైదానాలను క్లుప్తంగా వివరిస్తూ ఈ రెండు గ్రౌండ్లలో ఒక గ్రౌండ్ను అంతర్జాతీయ స్థాయి తగ్గట్టుగా 75 మీటర్ల బౌండరీ తోను మరియు 4 టూర్ఫ్ వికెట్ ను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని , రెండవ గ్రౌండ్ ని శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ఫీల్డ్ లో అనుభవాన్ని పెంపొందించుటకు తగు విధంగా శిక్షణ మరియ నిర్మించబడుతున న్నదని 10 క్రికెట్ నెట్స్ లను క్రీడాకారుల ప్రాక్టీస్ కోసం రూపొందించడం . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సీనియర్ కోచ్ అయిన విజయ్ కుమార్ , ద న్యూ ఖమ్మం డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన సేవలను కొనియాడారు మిగిలిన కోచలు దివ్య ప్రకాష్ , దుర్గ , ఆసిఫ్ మరియ శివ వారి యొక్క అనుభవాలను తెలియపరిచారు . ఈ కార్యక్రమంలో ఎండీ మాసూద్ పాషా , ఎండీ ఫరూక్ ఖాన్ , బి సందీప్ , బి నగేష్ , ఎస్.డి ఖాసీం , ఎస్.కె యాకుబ్ పాషా , జి వాసు , ఎస్.కె గాయాజ్ తదితరులు పాల్గొన్నారు.